# నిజమైన విశ్రాంతి

*Mat 11:28* ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగ జేతును.

*Mat 11:29* నేను సాత్వికుడను దీనమనస్సు గలవాడను గనుక మీమీద నా కాడి ఎత్తికొని నాయొద్ద నేర్చు కొనుడి; అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరకును.

*Mat 11:30* ఏలయనగా నా కాడి సుళువుగాను నా భారము తేలిక గాను ఉన్నవి.

- మొదటి ఆదాము ఎందుకు విశ్రాంతి నుండి బయట పెట్టబడ్డాడు, రెండవ ఆదాము క్రీస్తు ఏవిధముగా ఆ విశ్రాంతిని తిరిగి పొందుకోవాలో మనకు వాక్యముద్వారా తెలియజేయుటను చూడవచ్చును.

- ✓ ఆదాము దేవునిచే సృజించబడి విశ్రాంతిలో అనగా ఏదెను వనములో ఉంచబడెను.

- ✓ ఆదాము కొరకే విశ్రాంతి కానీ విశ్రాంతి కొరకు ఆదామును దేవుడు చెయ్యలేదు.

- ✓ ఏదెను వనము జీవమునకు స్థలముగా వున్నది - అక్కడ జీవ వృక్షమున్నది
- ✓ ఏదెను వనము అధికారమునకు స్థలముగా వున్నది
- ✓ ఏదెను వనము సంపూర్తికి సాదృశ్యముగా వున్నది - ఒంటరి ఆదాముకు వధువు
- ✓ ఏదెను వనము దేవుడు ఉన్న స్థలము.
- ✓ ఏదెను వనము విశ్రాంతితో నిండిన స్థలముగా వున్నది - అక్కడ చెమట లేదు.
- ✓ ఏదెను వనము ఒక పాలు తేనెలు ప్రవహించు స్థలముగా వున్నది

**ఏదెను వనములో పాపములేని వాతావరణం మరియు మానవుడు మహిమ ప్రభావములతో ఉండుట చూస్తాము.**

***Heb 2:6*** **అయితే ఒకడు ఒక చోట ఈలాగున దృఢముగా సాక్ష్యమిచ్చుచున్నాడు నీవు మనుష్యుని జ్ఞాపకము చేసికొనుటకు వాడే పాటివాడు?**

***Heb 2:7*** **నీవు దేవదూతలకంటె వానిని కొంచెము తక్కువవానిగా చేసితివి మహిమాప్రభావములతో వానికి కిరీటము ధరింప జేసితివి నీ చేతి పనులమీద వానికధికారము అనుగ్రహించితివి వాని పాదములక్రింద సమస్తమును ఉంచితివి.**

**విశ్రాంతి లేకుండా తిరుగుచున్న అపవాది మాట విని దేవుని ఆఘ్న్యాను అతిక్రమించిన ఆదాము విశ్రాంతిని కోల్పోయాడు.**

**విశ్రాంతిలేని వాడు విశ్రాంతిని దొంగిలిస్తాడు.**

***Job 1:6*** **దేవదూతలు యెహోవా సన్నిధిని నిలుచుటకై వచ్చిన దినమొకటి తటస్థించెను. ఆ దినమున అపవాది యగు వాడు వారితో కలిసి వచ్చెను.**

***Job 1:7*** **యెహోవానీవు ఎక్కడనుండి వచ్చితివని వాని నడుగగా అపవాదిభూమి మీద ఇటు అటు తిరుగులాడుచు అందులో సంచరించుచు వచ్చితినని యెహోవాకు ప్రత్యుత్తర మిచ్చెను.**

## ఆదాము శరీరాను సారముగా ప్రవర్తించి తోట బయట పెట్టబడ్డాడు.

అంతటా దేవుడు కెరూబులు ఖడ్గ జ్వాలను కాపలాగా పెట్టెను, ఏది దేవుని విశ్రాంతి స్థలము అందులో మీకు చోటు లేదు.

,

***Gen 3:24*** అప్పుడాయన ఆదామును వెళ్లగొట్టి ఏదెను తోటకు తూర్పుదిక్కున కెరూబులను, జీవవృక్షమునకు పోవు మార్గమును కాచుటకు ఇటు అటు తిరుగుచున్న ఖడ్గజ్వాలను నిలువబెట్టెను.

## ఇప్పుడు ఆదాము?

- ఆదాము మరణిస్తున్నాడు - ముసలివాడవుతున్నాడు
- సమృద్ధి కలిగిన జీవితము లేదు
- జీవితం కష్టభరితం, చెమట మయం.
- ఆదాము దేవుని నివాస స్థలంనుండి బయట పెటాబడ్డాడు.
- ఆదాముకు దేవుతో సంభంధం కోల్పోయాడు
- ఆదాముకు ఉన్న అధికారం కోల్పోయాడు, శత్రువులను కలిగి వున్నాడు.
- ఆదాము అసంపూర్తిగా వున్నాడు - అతను ఖాళీ అయిపోయాడు.

కానీ మనకు రెండవ ఆదాము క్రీస్తు నందు నిశ్చయత కలదు, ఆయన ఆదాము పోగొట్టుకున్న మహిమ ప్రభావములను, అధికారమును తిరిగి పొందుకొనుటకు మార్గము చూపెను.

హెబ్రీయులకు *2* వ పత్రికలో క్రీస్తు రెండవ ఆదాము మన రక్షణ కర్త తిరిగి ఆ విశ్రాంతి లోనికి మార్గమును చూపెను.

విశ్రాంతిని మనము కొన్ని విషయాలలో పరిశీలన చేద్దాం.

## వివాహము:

ఆదాము ఒంటరివాడు తాను, అసంపూర్ణముగా వున్నాడు అందువలనే దేవుడు హవ్వను సృజించెను.

యేసు కూడా తన కొరకు తనలో సమస్తమును సృజించి తన మనసు కలిగిన తన కలిగిన సంపూర్ణత కలిగిన వధువు కొరకు వేచియున్నాడు, ఒక దినమున తనను తాను సిద్ధ పరచుకొన్న సంఘము ప్రభువు దగ్గరకు చేరనాయి యున్నది.

వాగ్దాన దేశము:

ఇది విశ్రాంతికి సాదృశ్యముగా వున్నది, పాలు తేనెలు ప్రవహించు సమృద్ధి అయిన స్థలముగా వున్నది, సమృద్ధి విశ్రాంతిలో కలదని గమనిద్దాం!

## సబ్బాతుదినము:

సబ్బాతు దినము విశ్రాంతికి సాదృశ్యముగా వున్నది, దేవుడు ఆరుదినములు పనిచేసి ఏడవ దినమున విశ్రాంతి తీసుకొనెను.

సబ్బాతు యొక్క సరైన తర్జుమా చుస్తే శరీరాను సారమైన పనులనుండి విశ్రమించుట, మనిషి చెమట లేని సమయము.

యోహాను సువార్త 5 వ అధ్యాయంలో యేసు ఒక వ్యక్తిని సబ్బాతు దినమందు స్వస్థపరచి నీవు నీ పరుపు ఎత్తుకొని నడువుము అనగా యూదులు యేసును ఈ విషయముపై చంప జూచిరి,

అప్పుడు యేసు

*Joh 5:17* అయితే యేసునాతండ్రి యిది వరకు పనిచేయుచున్నాడు, నేనును చేయుచున్నానని వారికి ఉత్తరమిచ్చెను.

*Joh 5:18* ఆయన విశ్రాంతి దినాచారము మీరుట మాత్రమేగాక, దేవుడు తన సొంత తండ్రి అని చెప్పి, తన్ను దేవునితో సమానునిగా చేసికొనెను గనుక ఇందు నిమిత్తమును యూదులు ఆయనను చంపవలెనని మరి ఎక్కువగా ప్రయత్నము చేసిరి.

*Joh 5:19* కాబట్టి యేసు వారికి ఇట్లు ప్రత్యుత్తరమిచ్చెను తండ్రి యేది చేయుట కుమారుడు చూచునో, అదే కాని తనంతట తాను ఏదియు చేయనేరడు; ఆయన వేటిని చేయునో, వాటినే కుమారుడును ఆలాగే చేయును.

యేసు పరలోకముతో అనుసంధానమైన పరిచర్యను చేసాడు, తండ్రి ఏమి చేస్తే అదే తప్ప తాను స్వంతగా ఏది చెయ్యలేదు.

అనగా చేమలేని స్థితి విశ్రాంతికి సాదృశ్యము

యేసు సంపూర్ణమైన విశ్రాంతిలో ఇటువంటి కార్యాలను చేసెను.

- తుఫానులో విశ్రాంతి
- దెయ్యమును వెల్ల గొట్టుటలో విశ్రాంతి
- మరణకరమైన వార్తలో విశ్రాంతి - లూకా *13 :31 - 34*
- సిలువ మార్గములో విశ్రాంతి
- సిలువపై విశ్రాంతి

## సీయోనులో విశ్రాంతి:

దావీదు సీయోనును చేరుట విశ్రాంతికి సాదృశ్యముగా వున్నది - 2 సమూయేలు *7:1*

యెహోవా నలుదిక్కుల అతని శత్రువులమీద అతనికి విజయమిచ్చి అతనికి నెమ్మది కలుగజేసిన తరువాత రాజుతన నగరియందు కాపురముండి నాతానను ప్రవక్తను పిలువ నంపి

దావీదు సీయోనును స్వాధీన పరచుకొన్న తరువాత, తన శత్రువులను జయించిన తరువాత వ్రాసిన కీర్తన.

*Psa 132:13* యెహోవా సీయోనును ఏర్పరచుకొని యున్నాడు. తనకు నివాసస్థలముగా దానిని కోరుకొని యున్నాడు.

*14* ఇది నేను కోరినస్థానము, ఇది నిత్యము నాకు విశ్రమ స్థానముగా నుండును ఇక్కడనే నేను నివసించెదను.

అతి పరిశుద్ధ స్థలము: విశ్రాంతికి సాదృశ్యము

ఏదెను తోట బయటకు ఆదామును పంపిన తరువాత కెరూబులు ఆ విశ్రాంతిలోనికి రాకుండా

అతి పరిశుద్ధ స్థలములో ఉన్న మందసముపై ఉన్న కెరూబులు ఆ దేవుని విశ్రాంతిని కావలికాయుట మందసముపై చూడవచ్చును.

*Heb 2:9* దేవుని కృపవలన ఆయన ప్రతి మనుష్యుని కొరకు మరణము అనుభవించునట్లు,దూతలకంటె కొంచెము తక్కువవాడుగా చేయబడిన యేసు మరణము

పొంది నందున, మహిమాప్రభావములతో కిరీటము ధరించిన వానిగా ఆయనను చూచుచున్నాము.

*Heb 2:10* ఎవని నిమిత్తము సమస్తమును ఉన్నవో, యెవనివలన సమస్తమును కలుగు చున్నవో, ఆయన అనేకులైన కుమారులను మహిమకు తెచ్చుచుండగా వారి రక్షణకర్తను శ్రమలద్వారా సంపూర్ణునిగా చేయుట ఆయనకు తగును.

## శరీరములో మరణించుట ద్వారా తెర రెండుగా పై నుండి కిందకు చిరిగెను.

*Mat 27:50* యేసు మరల బిగ్గరగా కేకవేసి ప్రాణము విడిచెను.
*Mat 27:51* అప్పుడు దేవాలయపు తెర పైనుండి క్రింది వరకు రెండుగా చినిగెను; భూమి వణకెను; బండలు బద్దలాయెను;

- ✓ మొదటి ఆదామును శరీరమును అనుసరించు నడిచి విశ్రాంతినుండి బయట పెట్టబడెను,
- ✓ రెండవ ఆదాము క్రీస్తు శరీరమును సిలువపై అప్పగించుట ద్వారా మనకు విశ్రాంతిలోనికి మార్గము చూపెను.

ఇది రక్షణకు సంబంధించిన విషయం కాదు, ఇది మన ఆత్మీయ స్థానము.
పౌలు గారు తెలియ జేసిన రీతిగా

*Heb4:7* నేడు మీ రాయన మాట వినినయెడల మీ హృదయములను కఠినపరచుకొనకుడని వెనుక చెప్పబడిన ప్రకారము, ఇంత కాలమైన తరువాత దావీదు గ్రంథములోనేడని యొక దినమును నిర్ణయించుచున్నాడు.

***Heb 4:8*** యెహోషువ వారికి విశ్రాంతి కలుగజేసినయెడల ఆ తరువాత మరియొక దినమునుగూర్చి ఆయన చెప్పకపోవును.

***Heb 4:9*** కాబట్టి దేవుని ప్రజలకు విశ్రాంతి నిలిచియున్నది.

***Heb 4:10*** ఎందుకనగా దేవుడు తన కార్యములను ముగించి విశ్రమించిన ప్రకారము, ఆయనయొక్క విశ్రాంతిలో ప్రవేశించినవాడు కూడ తన కార్యములను ముగించి విశ్రమించును.

***Heb 4:11*** కాబట్టి అవిధేయతవలన వారు పడిపోయినట్లుగా మనలో ఎవడును పడిపోకుండ ఆ విశ్రాంతిలో ప్రవేశించుటకు జాగ్రత్త పడుదము.

****The bottom line – the crucified church will enter into rest!***